# ఎల్కతుర్తికి ఎళ్దామొస్తవా!



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి వద్ద ఆదివారం నిర్వహించే బీఆర్ఎస్ 25 ఏండ్ల పండుగకు సభా ప్రాంగణంలో పూర్తయిన ఏర్పాట్లు

### • నిండు నూరేండ్లు సల్లంగుండాలే..



కరీంనగర్‌లోని కోతిరాంపూర్ చౌరస్తాలో కేసీఆర్ చిత్రపటానికి దిష్టి తీసి గుమ్మడికాయ కొడుతున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్, నగర అధ్యక్షుడు చల్లా హరిశంకర్, మాజీ కార్పొరేటర్లు ఐలేందర్ యాదవ్, గందె మాధవి, బీఆర్ఎస్ నాయకులు

### • గులాబీ పండుగకు కదిలిన దండు



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రజతోత్సవ సంబురాల్లో భాగంగా గులాబీ టీ షర్టులు ధరించి, చలో వరంగల్ ప్లకార్డులు పట్టుకున్న మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా, పార్టీ నాయకులు, కార్యకర్తలు

### • ఎల్లలు దాటిన సంబురం



బీఆర్ఎస్ రజతోత్సవ సంబురాలను లండన్‌లో నిర్వహిస్తున్న ఎన్నారై బీఆర్ఎస్ యూకే అధ్యక్షుడు నవీన్‌రెడ్డి,యూకే ఉపాధ్యక్షులు హరి, సతీశ్‌రెడ్డి, సత్యమూర్తి, రవికుమార్, ప్రధాన కార్యదర్శి రత్నాకర్, నాయకులు గణేశ్, సురేశ్, రవి ప్రదీప్. రమేశ్

### • బండెనక బండి కట్టి..



సూర్యాపేట నుంచి ఎడ్లబండ్ల ర్యాలీగా వచ్చిన వారిని వరంగల్ హంటర్ రోడ్‌లో సన్మానిస్తున్న బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్

### • ఆకాశమంత అభిమానం




జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో 25 అడుగుల ఎత్తులో ఏర్పాటు చేసిన కారు విగ్రహం. పక్కన జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీశ్‌రెడ్డి

### • గులాబీ కార్లు




బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు సాయిచరణ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నుంచి ఎల్కతుర్తికి బయలుదేరిన గులాబీ రంగు అంబాసిడర్ కార్లు



### ఆటోవాలా.. ‘చలో వరంగల్’

హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించే రజతోత్సవ సభకు రాష్ట్రవ్యాప్తంగా ఆటో యూనియన్ నాయకులు జైకొడుతున్నారు. పలు ప్రాంతాల్లో యూనియన్ నాయకులు స్వచ్ఛందంగా విరాళాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. గులాబీ జెండాను గుండెల నిండా నింపుకొని ఆదివారం నిర్వహించే రజతోత్సవ సభకు దండులా కదిలిన వరంగల్ జిల్లాకు చెందిన ఆటో యూనియన్ నాయకులు

### • బైలెల్లిన గులాబీ సైన్యం



మందమర్రి పట్టణంలో బైక్‌ర్యాలీలో పాల్గొన్న మాజీ విప్ బాల్క సుమన్, యువ నాయకుడు విజిత్‌రావు, బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు




### • ఎల్కతుర్తి ప్రాంగణం.. కాకతీయ కళా తోరణం

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి సభా ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ @ 25 సంబురాల ఫ్లెక్సీ



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభా ప్రాంగణం సమీపంలో ఏర్పాటు చేసిన బయో టాయిలెట్స్

# కదిలింది తెలంగాణ.. ‘పోరు’గల్లు బాటలోన!

- ఊరూవాడా గులాబీ జోష్!
- నేడు ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ సభ
- ఉదయం అన్నిగ్రామాల కూడళ్లలో ఎగరనున్న గులాబీ జెండా
- వెల్లువలా తరలిరానున్న శ్రేణులు
- హెల్ప్‌లైన్ నంబర్ నంబర్ 9014206465 ఏర్పాటు
- అధినేత కేసీఆర్ ప్రసంగంపై ఆసక్తి

హైదరాబాద్, ఏప్రిల్ 26 (నమస్తే తెలంగాణ)/వరంగల్ (నమస్తే తెలంగాణ ప్రతినిధి): గులాబీ జాతరకు ఊరూవాడా సిద్ధమైంది. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఆదివారం అట్టహాసంగా జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ జాతరకు లక్షలాదిగా అన్నివర్గాల ప్ర జలు తర లివస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ రజతోత్సవ జోష్ కనిపిస్తున్నది. కేసీఆర్ కటౌట్లు, ఫ్లెక్సీలతో పల్లెలు, పట్టణాలు గులాబీ వర్ణం పులుముకున్నాయి. కూడళ్లన్నీ గులాబీ వర్ణపు వెలుగుల్లో కాంతులీనుతున్నాయి. రా ష్ట్రంలో ఎక్కడికెళ్లినా గులాబీ జాతరపై ఆసక్తికర చర్చ జరుగుతున్నది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రసంగంపై యావత్తు తెలంగాణ ప్రజానీకం ఉత్కంఠగా ఎదురు చూస్తున్నది.



మేడ్చల్ జిల్లా అల్వాల్‌కు చెందిన సూక్ష్మ కళాకారుడు పున ప్రదీప్... నువ్వులపై బీఆర్ఎస్@25 అక్షరాలను చెక్కి అభిమానాన్ని చాటుకున్నాడు.

### గులాబీ జెండా ఆవిష్కరించి..

బీఆర్ఎస్ ఆవిర్భావం సందర్భంగా ఆదివారం ఉదయం ముఖ్యకూడళ్లు, చౌరస్తాల్లో ముస్తాబుచేసిన జెండా గద్దెల వద్ద గులాబీ జెండాను ఆవిష్కరించనున్నారు. గులాబీ కండువాలు ధరించి వాడవాడలా ర్యాలీలు తీయనున్నారు. అనంతరం గులాబీ జెండాలు, ఫ్లెక్సీలతో అలంకరించిన వాహనాల్లో ఎల్కతుర్తి సభకు బయలుదేరి వెళ్లనున్నారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదివారం ఉదయం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో పార్టీ జెండాను ఎగురవేస్తారు.

### ఎడ్లబండ్లు, పాదయాత్రలు, సైకిల్ యాత్రలు

కేసీఆర్‌పై గౌరవం, ఇంటిపార్టీపై అభిమానంతో రైతులు, సాధారణ ప్రజలు ఎందరో సభకు ముందుగానే బయలుదేరారు. సూర్యాపేటకు చెందిన బీఆర్ఎస్ నాయకులు ఎండ్ల బండ్లపై ఎల్కతుర్తికి వెళ్తున్నారు. సిద్దిపేటకు చెందిన యువకులు పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. ఎందరో పార్టీ అభిమానులు సైకిల్ యాత్రగా వెళ్లారు. సిరిసిల్ల, గజ్వేల్, బాల్కొండ, నిర్మల్ తదితర నియోజవర్గాల నుంచి ప్రత్యేక వాహనాల్లో సభా ప్రాంగణానికి చేరుకున్నారు.

### 25 ఏండ్ల బీఆర్ఎస్ ప్రస్థానం

తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా 2001 ఏప్రిల్ 27న టీఆర్ఎస్ ఏర్పాటైంది. కేసీఆర్ నాయకత్వంలో అలుపెరుగని ఉద్యమంతో తెలంగాణ రాష్ట్రం సాధించింది. పదేండ్ల సుపరిపాలనతో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దేశంలోనే అగ్రస్థానంలో నిలిపింది. ఆ తర్వాత బీఆర్ఎస్‌గా మారింది. బీఆర్ఎస్ ప్రస్థానంలో ప్రస్తుతం కీలక సందర్భం వచ్చింది. 14 ఏండ్ల ఉద్యమం, పదేండ్ల సుపరిపాలన, 16 నెలల సమర్థ ప్రతిపక్ష పాత్ర.. అన్నింటి మేళవింపుగా బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ ఎల్కతుర్తిలో ఘనంగా జరుగుతున్నది. బీఆర్ఎస్ ప్రస్థానంలో కీలకమైన ఈ మహాసభకు ఏర్పాట్లు ఘనంగా జరిగాయి.

### ఎల్కతుర్తిలో సందడే సందడి

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తికి చేరుకునే అన్ని రోడ్లలోనూ శనివారం రాత్రి నుంచే సందడి మొదలైంది. గత 23 రోజులుగా బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, వొడితెల సతీశ్ కుమార్, బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి గ్యాదరి బాలమల్లు ఆధ్వర్యంలో పనులు ముమ్మరంగా జరిగాయి.

### హెల్ప్‌లైన్ నంబర్@9014206465

బీఆర్ఎస్ రజతోత్సవ సభకు హాజరయ్యే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాత్కాలిక కంట్రోల్ కమాండ్ సెంటర్‌లో హెల్ప్‌లైన్ నంబర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఏదైనా అత్యవసర పరిస్థితులు తలెత్తితే 9014206465 నంబర్‌కు ఫోన్ చేయాలని పార్టీ బాధ్యులు సూచించారు.

### సభలో సదుపాయాలు

- వాటర్ బాటిళ్లు - 10 లక్షలు
- మజ్జిగ ప్యాకెట్లు - 10 లక్షలు (6 లక్షలు అదనం)
- వైద్యశిబిరాలు - 12
- అంబులెన్స్‌లు - 6
- తాత్కాలిక టాయిలెట్లు - 1,200
- పార్కింగ్ వలంటీర్లు - 2,000

### బీఆర్ఎస్ సభ ప్రత్యేకతలు

- సభ కోసం 1,213 ఎకరాల విస్తీర్ణం
- 154 ఎకరాల్లో మహాసభ ప్రాంగణం
- 500 మంది ఆసీనులయ్యే వేదిక సిద్ధం
- 1,059 ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాటు
- 200 జనరేటర్లతో లైటింగ్ సిస్టం
- 23 ఎల్ఈడీ భారీ స్క్రీన్లు, సౌండ్‌సిస్టం

### పోలీసు బందోబస్తు

- డీసీపీలు - 2
- ఏడీసీపీలు - 2
- ఏసీపీలు - 8
- సీఐలు - 28
- ఎస్సైలు - 66
- ఏఎస్సైలు - 137
- కానిస్టేబుళ్లు - 372
- మహిళా కానిస్టేబుళ్లు - 98
- హోంగార్డులు - 200
- సిటీ గార్డ్స్ - 40
- మొత్తం - 953



